హైవే గోడ నిర్మాణం వలన ఇబ్బందులు అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం

తహసిల్దార్ కుమారస్వామి

విశాలాంధ్ర- జీకే వీధి: గూడెం కొత్త వీధి మండల తహసిల్దార్ కుమారస్వామి పెదవలస గ్రామానికి సందర్శించి నేషనల్ హైవే విస్తరణలో భాగంగా గోడ నిర్మాణం టీ వర్షపు నీటి వరదకు నివాస గృహాలు ముంపుకు, రాకపోకలకు ఇబ్బందినీ పరిశీలించారు. పెదవలస గోడ నిర్మాణం వలన నివాస గృహాలు ముంపునకు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నమనీ పెదవలస గ్రామస్తులు ఆవేదన వెళ్ళబుచ్చారు. తహసిల్దార్ మాట్లాడుతూ పాడేరు గ్రీవెన్స్ లో పెదవలస గ్రామానికి రహదారి కీ ఇచ్చిన వినితులను పరిశీలిస్తున్నామన్నారు. బుధవారం సాయంత్రం విస్తరణలో భాగంగా రహదారి ఇరువైపులా కాంక్రీట్ గోడ నిర్మాణం నివాస గృహాలు వీటన్నిటిని పరిశీలించడం జరిగిందని వీటిపై ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువెళ్లి మాట్లాడుతానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పేద వలస వైసీపీ ఎంపీపీ సప్పగిడ్డ ఆనందరావు ఆర్ ఐ మహాదేవ, వీఆర్వో గంగాభవాని, సర్వే గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అంగనవాడీలో కుళ్ళిన కోడిగుడ్లతో బేజారు..!

విశాలాంధ్ర-అనంతగిరి : మండలంలో మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న అంగన్వాడి కేంద్రాల్లో కుళ్ళిన గుడ్లు దర్శనం ఇవ్వడంతో ప్రజలు బేజారు అవుతున్నారు. ఇది పర్యవేక్షణ లోపము మరే కారణము తెలియడం లేదు. గాని తరచూ ఈ విధంగా జరగడం ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలకు, గర్భిణీలకు ఈ అంగన్వాడీల నుంచి గుడ్లు, పాలు సరఫరా జరుగుతుంది. అలాంటిది కుళ్ళిన గుడ్లు సరఫరాపై ప్రజలు ఆందోళన చేస్తున్నారు. మండల పరిధిలో లుంగుపర్తి పంచాయతీలో రాయపాడు అంగన్వాడి సబ్ సెంటర్ నుంచి ఇచ్చిన కోడిగుడ్లు కుళ్ళినవి ఇచ్చినట్లు దోనగుమ్మి గ్రామస్తులు సోషల్ మీడియా ద్వారా గ్రామస్తులు మీడియాకు తెలియజేశారు. అనంతగిరి ఐసిడిఎస్ పరిధిలో సెక్టార్లు ఏర్పాటు చేసి సూపర్వైజర్ లు నియమించి ప్రభుత్వం ఇంత చేస్తున్న కుళ్ళిన గుడ్లు పంపిణీ చేయడం విడ్డూరంగా కనిపిస్తుంది. ఇది పర్యవేక్షణ లోపమా మరే కారణమా ఉన్నతాధికారులు అనంతగిరి మండలం లో చిన్నారులకు పంపిణీ చేసే గుడ్లు పాలు సరఫరా పై నిఘ పెట్టాల్సిన అవసరం ఎంతైనాఉంది.

సమస్యలు పరిష్కరించాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో హమాలీల నిరసన

విశాలాంధ్ర-అనంతగిరి : ప్రతి ఏటా హమాలీలకు ఇస్తున్న దసరా బోనస్ పెంచడంతో పాటు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గిరిజన సహకార సంస్థ ఎదుట నిరసన చేపట్టారు. గురువారం నాడు చేపట్టిన ఈ ఆందోళనకు ఏఐటీయూసీ పిలుపుమేరకు నిర్వహించారు. కూలి ధరలు పెంచాలని, దసరా బోనస్ రూ. 7వేల నుండి రూ.10 వేలవరకు పెంచాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జీసీసి హమాలీల అల్లూరి సీతారామరాజు జిల్లా వైస్ ప్రెసిడెంట్ గోప్పు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమస్య పరిష్కారం కాకపోతే నిరసన కార్యక్రమాలు దశలవారీగా 27 వరకు కొనసాగు తాయని స్పష్టం చేశారు.హమాలీల ఉపాధిని దెబ్బతీసే రూట్ మ్యాపును నిలుపుదల చేయాలని, ఏరియర్స్ ఇవ్వాలని, ప్రతి నెల 10వ తేదీనాటికి బిల్లులు చెల్లించాలని,కూలి ధరలు పెంచుతూ అగ్రిమెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాశీపట్నం హమాలీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లుందుకే 'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర-జీకే వీధి : గూడెం కొత్తవీది పంచాయతీ సచివాలయం పరిదిలో పూజారి పాకల వీధి గ్రామంలో మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలందరికీ తెలిసే విధంగా కూటమి ప్రభుత్వం 100 రోజులు సాధించిన విజయాలని ప్రజలకు చేరవేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, రిమల రాజేశ్వరి ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ చాప్పగడ్డ ఆనందరావు,టిడిపి మండల అధ్యక్షుడు ముక్కల రమేష్, మాజీ జెడ్పిటీసి నలిని కృష్ణ, ఆధ్వర్యంలో మండల కేంద్రం కూడలి జంక్షన్లో ఇంటింటికి తిరిగి స్టిక్కర్ అంటిస్తూ వంద రోజుల్లో జరిగిన మంచిని వివరించడం జరిగింది. అలాగే ఎన్డీఏ కూటమి ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రతి మంచి పని తెలిసే విధంగా స్టిక్కర్లు అంటించడం వంటి కార్యక్రమాలు కూటమి నాయకులు, కార్యకర్తలు చేశారు. ప్రభుత్వం ఎంతో బాధ్యతగా చిత్తశుద్ధిగా చేస్తున్నటువంటి కార్యక్రమాన్ని ప్రజలందరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందని వివరించడం జరిగింది. ఈ కార్యమంలో టిడిపి మండల అధ్యక్షుడు మొక్కల రమేష్ ,మాజీ జడ్పిటిసి నలిని కృష్ణ ,జనసేన నేత సిద్ధార్థ మార్క్,,టిడిపి రాష్ట్ర కార్యదర్శి కొర్ర బలరాం, జిల్లా కార్యదర్శి ముక్కలి మహేష్ పసుపులేటి రామకృష్ణ, గడుతూరి పరమేశ్వర రావు, నాదేలి. సత్యారావు, టిడిపి మండల నాయకులు సురకత్తి నగేష్, వెంకటేష్, కూటమి నాయకులు, జీకే వీధి పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసరావు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలను డిడి పరిశీలన

విశాలాంధ్ర-దేవీపట్నం : మండలంలోని కొత్తవీధి పోతవరం ముసినిగుంట,శరభవరం ఆశ్రమ ఉన్నత పాఠశాల లను గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కొండల రావు గురువారం సందర్శించారు. వసతి గృహాల్లో విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం ఇచ్చిన మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని సూచించారు. విద్యార్థులతో ముచ్చటించి వారితో సహపంక్తి భోజనం చేశారు. ఆయన వెంట ఏటిడబ్లయు రామ తులసి మరియు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బి చంద్ర కళ, సిఎచ్ నూకాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

65 మందికి కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-డుంబ్రిగూడ : మండలంలోని గుంట గన్నెల పంచాయతీ లక్కా గ్రామంలో విశాఖపట్నం ఎల్వి ప్రసాద్, హెచ్ఆర్ఏపిపి రాష్ట్ర ఏజెన్సీ మహిళ విభాగ అధ్యక్షురాలు కే కృష్ణకుమారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈశిబిరంలో వివిధ కంటి వ్యాధులతో బాధపడుతున్న 65 మంది వ్యాధిగ్రస్తులు పాల్గొనగా అందులో 16 మందికి కంటి ఆపరేషన్ నిర్వహించాలని రిఫేర్ చేయగా, మిగిలినవారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ఏపిసి ఏజెన్సీ కోఆర్డినేటర్ రవీంద్ర, పిహెచ్ఎస్ రత్నం, వైద్య సిబ్బంది ఎం.జగదీష్, డి.రాకేష్, ఆశ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

నేటి మీకోసం రద్దు : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు : ఈనెల 27వ తేదీ శుక్రవారం జరగనున్న మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ దినేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఫిర్యాదు దారులకు ఎటువంటి సమస్య లేకుండా ఈ కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ ప్రకటించారు. ఫిర్యాదుదారులు గమనించి నీకోసం కార్యక్రమంలో ఫిర్యాదులు అందజేయడానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ఫిట్స్‌తో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ

విశాలాంధ్ర-పాడేరు రూరల్ : ఫిట్స్ తో మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి 10 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ అన్నారు. అల్లూరి జిల్లా ఏఐఎస్ఎఫ్ కార్యాలయం లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రధమ సంవత్సరం బీఎస్సీ చదువుతున్న ముప్పల సూర్యం అనే విద్యార్థి ఫిట్స్ వ్యాధితో మృతి చెందారు. విద్యార్థిని కుటుంబానికి 10 లక్షలు ఎక్స్ గ్రేసియా ఇచ్చి వారి కుటుంబానికి ఆదుకోవాలన్నారు.హాస్టల్ లలో పౌష్టిక ఆహారం అందించాలని,పౌష్టిక ఆహారం లోపం వల్ల ఇటువంటి మరణాల సంబవిస్తున్నాయన్నారు. హాస్టల్ లలో మెడికల్ క్యాంప్‌లు నెలకు రెండుసార్లు నిర్వహించాలని, హెల్త్ అసిస్టెంట్లు నియమించాలన్నారు. హాస్టల్లో మరణాలపై అధికారులకు ఎన్ని సార్లు విన్నవించిన సరైన స్పందన లేదని అన్నారు.ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో గత కొంతకాలంగా విద్యార్థుల మరణాలు అధికమవుతున్నాయని, దీనిపై జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్పందించి విద్యార్థి విద్యార్థుల మరణాలపై ప్రత్యేక కమిటీ వేయాలని వారు డిమాండ్ చేశారు. విద్యార్థిని విద్యార్థులకు రక్తహీనత లేకుండా ఉండుటకు మెనూ సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లోరి తనీష్ వి.అప్పలమ్మ, నేహశ్రీ, రాషిత ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నారా లోకేష్‌ను కలిసిన గిడ్డి ఈశ్వరి

- పాడేరు నియోజకవర్గ సమస్య మంత్రి నారా లోకేష్ దృష్టికి
- మమత చౌదరిని అభినందించిన గిడ్డి

విశాలాంధ్ర-పాడేరు: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ, ఐటీ శాఖ మంత్రి లోకేష్‌బాబు గురువారం ఐటీ కంపెనీల ప్రతినిధులు, ఋుసికొండ ఐటీ పార్కు సందర్శనలో భాగంగా విశాఖపట్నం పార్టీ కార్యాలయంలో విచ్చేసిన మంత్రి లోకేష్ బాబును పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గంలో నెలకొన్న వివిధ సమస్యలపై వివరించారు. రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగలపూడి రామకృష్ణ బాబులతో కలిసి అభినందనల కార్యక్రమంలో పాల్గొని గ్లోబల్ రన్నర్ మమతా చౌదరిని గిడ్డి ఈశ్వరి అభినందించి, మరింత మంది క్రీడా స్ఫూర్తితో వారి ప్రతిభను నిరూపించు కొని మన రాష్ట్రానికి మన దేశానికి మంచి పేరు తీసుకురావాలని గిడ్డి ఈశ్వరి అన్నారు.

మండల సమావేశంలో సమస్యల ఏకరువు

విశాలాంధ్ర-వై.రామవరం : వై.రామవరం మండలంలో అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని వాటి పరిష్కారాలు కానరావడం లేదని మండల సర్వ సభ్య సమావేశంలో సభ్యులు లేవనెత్తారు. గురువారం మండల పరిషత్ సమావేశపు హాలులో ఎంపీడీవో బాపన్న దొర ఆధ్వర్యంలో ఎంపీపీ కదబాల ఆనందరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు పలు ప్రశ్నలు సంధించారు. సర్పంచ్‌లను నామమాత్రంగా వాడుకుంటున్నారని, అభివృద్ధి కార్యక్రమాల్లో వారికి విలువలు కల్పించడం లేదని ఎంపీపీ ఆనందరావు ఈవో పిఆర్డిని ప్రశ్నించారు. మండలం పారిశుధ్య పనులపై పర్యవేక్షణ కొరవడిందని ఆరోపించారు. సోలార్ విద్యుత్ కనెక్షన్లను పురిగుడిసేలున్న కొండ రెడ్డి లకే మంజూరు చేస్తే ఎలా అని ప్రశ్నించారు. అడవి జంతువులకు అక్రమ కరెంటు వినియో గించి మనుషుల ప్రాణాల తీస్తున్నారని ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ అధికారులు పట్టించు కోవడం లేదని, వారి నిర్లక్ష్యం తోనే ఇటీవ దేవరమడుగుల, పి.ఎర్ర గోండాలలో ఇద్దరు చనిపోయారని ఆశాఖ ఏఈను ఎంపీపీ ఆనందరావు నిలదీశారు. వై.రామవరం నుండి గుర్తేడు వరకు నిలిచిపోయిన రోడ్డు నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందని సభ్యులు ప్రశ్నించగా ఐటీడీఏ నుండి రూ..రెండు కోట్లు చెల్లించిన వెంటనే పనులు మొదలవుతాయని ఫారెస్ట్ డీఆర్వో చెప్పడంతో గిరిజన గ్రామాలలోని రోడ్డు నిర్మాణాలకు ఇవేమీ కుంటి సాకులనీ సభ్యులు ధ్వజమెత్తారు. సమావేశంలో విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి హామీ, పశువల సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో జడ్పిటిసి వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు విశ్వమ్మ, జోగిరెడ్డి, ఎంపీటీసీ కరకా వెంకట రమణ, తహసీల్దార్ అనసూయ, ఎంఈఓ టీ.తాతబ్బాయి దొర, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు పంపిణీ

విశాలాంధ్ర-వి.ఆర్.పురం : అల్లూరి సీతారామరాజు జిల్లా మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2023-24 విద్యా సంవత్సరంలో జాతీయ ఉపకార వేతనాలు స్కాలర్షిప్ (ఎన్ఎంఎం ఎస్)కు ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చినబాబు ఆధ్వర్యంలో మెరిట్ సర్టిఫికెట్లు పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ ముత్యాల శంకర్ రావు, వినోద లక్ష్మి, కమిటీ సభ్యులు శివ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. గత రెండు సంవత్సరాల నుంచి ఎక్కువ మంది విద్యార్థులు సెలెక్ట్ అవ్వడం మొదటి స్థానంలో ఉండి జాతీయ ఉపకార స్కాలర్షిప్ పొందడం సంతోషం వ్యక్తం చేస్తూ ఎస్ఎంసి కమిటీ పాఠశాల సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర పార్వతీపురం మన్యం

పేద కుటుంబాలకు నిత్యవసరాల పంపిణీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : స్థానిక బాయ్స్ ఆర్సియం చర్చి నందు 27వ తేదీన పునీత విన్సెంట్ ది పాల్ వర్ధంతిని పురస్కరించుకొని ఫాదర్ యు.సునీల్ ఆధ్వర్యంలో 32 కుటుంబాలకు చెందిన పేదలకు ఆహార పదార్థాలు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ దినాన్ని పురస్కరించుకొని ఏదో ఒక రూపేన పేదలకు సహాయం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెూలీ ఫ్యామిలీ కాన్ఫరెన్స్ అధ్యక్షులు నడిమింటి గోపాల నాయుడు ఆంథోని మహిళ గ్రూపు అధ్యక్షురాలు కే లీలారాణి, మాజీ శాసనసభ్యులు బొబ్బిలి చిరంజీవులు, ఎస్ సురేష్ బాబు, ఎం సన్యాసిరావు ఎస్ కుమారి, భోగి రవి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు రూ. లక్ష విరాళం అందజేత

విశాలాంధ్ర-సీతానగరం : విజయవాడ వరదబాధితులకు సీతానగరం మండల కేంద్రంలోని గూడెంవీధికి చెందిన దామినేని వెంకట భానుప్రసాద్ (పెద్దబ్బాయి) అతని సోదరులు, గూడెంవీధికి చెందిన టీడీపీ నాయ కులు లక్షరూపాయల నగదును విరాళముగా పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. వారిని ఎంఎల్ఏ బోనెల అభినందించారు. నియోజక వర్గం నుండి దాతలు విరాళాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. అందరూ అందజేసిన విరాళాలమొత్తాన్ని ఒక్కసారి ముఖ్యమంత్రి నియోజకవర్గం తరపున అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో గూడెంవీధికి చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

జగ్గనాయుడుపేటలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర-సీతానగరం : ఎన్డీయే ఉమ్మడి కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధిసాధ్యమని ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర తెలిపారు. మండలంలోని జగ్గనాయుడుపేట గ్రామంలో గురువారం జరిగిన ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే మాట్లాడారు. ముందుగా ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించడంతోపాటు కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను అందజేసి ప్రభుత్వం గతవంద రోజులుగా ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తెలిపారు. గత మూడు నెలలుగా ప్రభుత్వం పెద్దఎత్తున అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అక్టోబర్ 2 నుంచి పలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంది అన్నారు. పెద్దఎత్తున అభివృద్ధి పథకాలు సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎన్డీఏ ప్రభుత్వంలో ఎన్నడూ లేని అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. మొదటిసారిగా విచ్చేసిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికి సన్మానించారు. ఈకార్యక్రమంలో అధికారులు,టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయసిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

'ఇది మంచి ప్రభుత్వం'లో పాల్గొన్న కురుపాం ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గం, గుమ్మలక్ష్మీపురం మండలం, చెముడుగూడ గ్రామ పంచాయితీ కేంద్రంలో యన్.డి.ఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు అయినా సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇది మంచి ప్రభుత్వం అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కురుపాం నియోజకవర్గ ఎం.ఎల్.ఏ తోయక జగదీశ్వరి హాజరయ్యారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించడంతోపాటు కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను అందజేసి ఎన్డీఏ ప్రభుత్వం గత 100 రోజులుగా చేపట్టిన కార్యక్రమాలను తెలిపారు. పెద్ద ఎత్తున అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాలు అమలు చేయడం ఎన్డీఏ ప్రభుత్వంతోనే సాధ్యం అని అన్నారు. సంక్షోభంలోనూ సంక్షేమాన్ని అందించే ఏకైక ప్రభుత్వం ఎన్.డి.ఏ ప్రభుత్వం అని అన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార ప్రదర్శన ను ఎమ్మెల్యే తిలకించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం జరిపారు. ఈ కార్యక్రమానికి ఆర్డబ్ల్యుఎస్ డి ఈ నాగేశ్వరరావు, ఇంచార్జ్ ఎంపీడీవో గౌరీ శంకర్రావు, ఐసిడిఎస్ సిడిపిఓ సుశీల దేవి, సర్పంచ్ ఎన్.చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి ఎం.అశోక్, మండల పార్టీ అధ్యక్షులు పాడి సుదర్శన్ రావు, ట్రైబల్ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లోవరాజు, నాయకులు సదానంద, శ్రీను, రామారావు సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది ఎన్.డి.ఏ కూటమి భాగస్వామ్య పక్షాలైన టీడీపీ, జనసేన, బీజేపి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

20పీసా చట్టం జాతీయ సదస్సులో పాల్గొన్న మన్యం సర్పంచ్‌లు

విశాలాంధ్ర-సీతంపేట : న్యూఢిల్లీలో డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈరోజు పీసా చట్టంపై జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫునుంచి పార్వతీపురం మన్యం జిల్లా నుంచి సీతంపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బిడ్డిక ఆదినారాయణ, పెద్దూరు పంచాయతీ సర్పంచ్ ఆదిలక్ష్మి, కొత్తగూడ పంచాయతీ సర్పంచ్ సుశీల పాల్గొనడం జరిగింది. జాతీయ సదస్సులో మన సీతంపేట మండలం నుంచి ఇద్దరు సర్పంచులు మరియు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బిడ్డిక ఆదినారాయణ పాల్గొన్నారు.

రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలి

డ్రోన్‌తో పంటల స్ప్రేయింగ్ ప్రారంభం : కలెక్టర్ శ్యాంప్రసాద్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : డ్రోన్‌తో పంటలకు ఎరువులు, చీడ పురుగులు నుండి రక్షించుటకు స్ప్రేయింగ్ చేసే చర్యలను పార్వతీపురం మండలంలో చేపట్టారు. ఈమేరకు గురువారం పార్వతీపురంలోని బెలగాం గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు, రాస్తాకుంటుభాయి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు చర్యలు చేపట్టారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా చేపట్టిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ హాజరయ్యారు. జిల్లాలో డ్రోన్లను వినియోగించుకొని వివిధ కార్యక్రమాలు నిర్వహించుటకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సూచనల మేరకు వ్యవసాయ శాఖ అధికారులు చర్యలను చేపట్టారు. విత్తనాలు చల్లడం, ఎరువులను చల్లడం, చీడ పురుగులు నివారణ మందులను చల్లడం వంటి చర్యలకు శ్రీకారం చుట్టారు. జిల్లాలో మొట్టమొదటిసారిగా చేపట్టడం సంతోషదాయకంగా ఉందని కలెక్టర్ అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించుకొని రైతులకు మేలు చేయాలని ఆయన సూచించారు. జిల్లాలో ఇప్పటికే శిక్షణ పొందిన డ్రోన్ పైలట్లు ఉన్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయ రంగానికే కాకుండా ఇతర కార్యక్రమాల్లోనూ భాగ స్వామ్యం చేసి పెద్దఎత్తున వినియోగించు కోవాలని ఆయన సూచించారు. స్థానిక రైతుకు చెందిన 20 ఎకరాల్లో దీనిని ప్రథమంగా చేపట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కె.రాబర్ట్‌పాల్, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయ అధికారి ఆర్ ధృవ, రైతు శిక్షణా కేంద్రం సహాయ సంచాలకులు ఆర్ శ్రీనివాసరావు, పార్వతీపురం సహాయ సంచాలకులు టి వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి ఎం.అశోక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకుందాం

- ఎపిటిఎఫ్ రాష్ట్ర ఓక్ జూబ్లీ వేడుకలను విజయవంతం చేయండి
- ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ధనంజయనాయుడు

విశాలాంధ్ర-బెలగాం : ప్రభుత్వ పాఠశాలలను, ప్రభుత్వ విద్యను కాపాడుకోవడం ద్వారా మంచి విద్యను సమాజానికి అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వి. ధనంజయనాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎపిటిఎఫ్ రాష్ట్ర విద్యా-వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని, విజయనగరంలో అక్టోబర్ 6,7,8 తేదీలలో జరుగు తాయని తెలిపారు. మహాసభలకు ఆహ్వానంలో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా శాఖ ఆధ్వర్యం లో మన్యం జిల్లాలోని పాలకొండ మండలం తంపటాపల్లి, భాసూరు, ఎం. సింగిపురం ఉన్నత పాఠశాలలను, తంపటాపల్లి ప్రాథమిక పాఠశాలను, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పాలకొండ గవర్నమెంట్ ఉన్నత పాఠశాల, వెంకంపేట ప్రాథమికోన్నత పాఠశాల, హట్కో కాలనీ తదితర పాఠశాలలను సందర్శించి మహాసభలకు ఆహ్వానించారు. విజయనగరం జగన్నాథ కళ్యాణ మండపం పూల్ భాగ్ రోడ్డులో జరగబోయే 20వ ఎపిటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలకు (ఓక్ జూబిలీ మహాసభలు) రాష్ట్రంలోని ఉపాధ్యాయు లందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పువ్వల ధనంజయరావు, జిల్లా సహాధ్యక్షులు కెఎస్ఎన్ మూర్తి, అదనపు కార్యదర్శి పిఎస్ మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

మాజీ మంత్రి పేర్ని నానికి సాలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రిషివర్ధన్ హెచ్చరిక

విశాలాంధ్ర-మక్కువ : జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే జనసైనికులు, కూటమి నేతలు చూస్తూ ఊరుకోరని, ఇలాంటి అవాకులు చవాకులు పేలితే ముందు ముందు తీవ్ర మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని సాలూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త గేదెల రిషి వర్ధన్ మాజీ మంత్రి పేర్ని నానిని హెచ్చరించారు. తిరుమల లడ్డు విషయంలో కల్తీ నెయ్యికి అవకాశం కల్పించిన వైసీపీ ఇప్పటికీ ఆ తప్పును ఒప్పుకోకుండా చేసిన తప్పును కప్పిపుచ్చుకోవడానికి కూటమి నాయకులపై నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, అందులో భాగంగా పవన్ కళ్యాణ్‌ని పోతు పేరంటాలు అని అనడం చాలా పెద్ద తప్పుడు వ్యాఖ్య అని దాన్ని ఉపసంహరించుకోకపోతే జనసైనికులు త్వరలోనే తగు గుణపాఠం చెప్తారని గుర్తుపెట్టుకోవాలన్నారు. అలాగే పేర్ని నాని పవన్ కళ్యాణ్‌కి క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేస్తూ రిషివర్ధన్ ఒక ప్రకటన విడుదల చేశారు.

నిత్యవసర సరుకుల తూకాల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు

విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.రమణయ్య

విశాలాంధ్ర-సీతంపేట : మండలంలోని సివిల్ సప్లై గోదాము నుంచి పంపిణీ జరుగుతున్న నిత్యవసర సరుకులకు సంబంధించి తూకాల్లో ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా చూసుకోవాలని తోకాల్లో ఎటువంటి అక్రమాలకు పాల్పడిన చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి . రమణయ్య స్పష్టం చేశారు. గురువారం సీతంపేట సివిల్ సప్లై గోదామును తూనికల కొలతల శాఖ, ఆహార నాణ్యత ప్రమాణాల శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు బియ్యం, కందిపప్పు, ఆయిల్ వంటి సరుకులను పరిశీలించారు. బియ్యం బస్తాలను తూనికలు వేసి వాటిని పరిశీలించారు. అదేవిధంగా గోదాంలో ఉన్న నిలువల సంబంధించి రికార్డులను పరిశీలించారు. నిత్యవసర సరుకులు భద్రపరిచేటప్పుడు జాగ్రత్తలు వహించాలని, ఏమైనా లోపాలు ఉంటే వెంటనే వాటిని పరిశీలించి అవసరమైన జాగ్రత్తలు వహించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర - జియ్యమ్మవలస : మండలంలోని జోగులుడుమ్మ గ్రామ సమీపంలో బైక్‌ను ప్రైవేట్ స్కూల్ వాహనం బుధవారం రాత్రి ఢీకొనడంతో కుదమ గ్రామానికి చెందిన ఖైదు కృష్ణ అనే వ్యక్తి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారుడు జియ్యమ్మవలస నుండి కుదమ వెళుతుండగా, స్కూల్ వ్యాన్ బిజెపురం వెళుతుండగా ఈఘటన చోటుచేసుకుంది.

CHANGE OF NAME

Earlier my Name is Sankari Pinninti S/o Pinninti Ramu, Residing at Chinna Street, Narsi puram Village & Panchayat, Parvathi - puram Mandal, Parvathi-puram Manyam Dist. Presently my Name was Changed to Pinninti Sankara Rao. Therefore now on I will do future correspondence in the name of Pinninti Sankara Rao.

బడితోట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగదీశ్వరి

విశాలాంధ్ర-గుమ్మలక్ష్మీపురం : గురువారం పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బడి తోట కార్యక్రమంలో పాల్గొన్న కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాల మేరకు మనబడి-మన తోట పథకంలో భాగంగా మండలంలో ఉన్న అన్ని పాఠశాలలకు ఆకుకూరలు, కూరగాయలు విత్తనాలు పంపిణీ చేసి పాఠశాలలోని ఖాళీ ప్రదేశంలో విత్తనాలు నాటే కార్యక్రమం చేపట్టామని ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థుల మధ్యాహ్న భోజనంలో పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, మండల కన్వీనర్ పాడి సుదర్శన్ రావు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలకు శాపంగా మారిన ప్రీ ఆడిట్

- ప్రతీ బిల్లుకు కొర్రీ పెడుతున్న ఆడిట్ అధికారులు
- కౌన్సిల్ తీర్మానాలను, కమిషనర్ అధికారాలను లెక్కచేయని వైనం
- బిల్లు మంజూరుకు రెండు శాతం వరకు వసూళ్లు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: దేవుడు వరమిచ్చిన పూజారి అనుగ్రహించలేదు అన్న చందంగా తయారయింది జిల్లాలో ఆడిట్ అధికారుల వ్యవహార శైలి. విషయానికొస్తే మున్సి పాలిటీలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే ఆ పాలకవర్గం అభివృద్ధి పనులకు సంబంధించిన తీర్మానాలను పాలకవర్గ సమావేశాలలో ప్రవేశపెట్టి ఆమోదం పొందుతుంది. అనంతరం ఆమోదం పొందిన పనులకు నిధులను ప్రభుత్వం సమకూరుస్తుంది. పనులు జరిగిన అనంతరం ఆ బిల్లులను సంబంధిత కాంట్రాక్టర్లకు మున్సిపాలిటీకి చెందిన నిధులనుంచి చెల్లింపులు చేయాలి. ఇంతవరకు అంతా బాగున్నప్పటికీ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రీ ఆడిట్ విధానం మున్సిపాలిటీలోని కాంట్రాక్టర్లకు, ఉద్యోగులకు శాపంగా మారింది.గత ప్రభుత్వం ఆర్థిక సంక్షోభం నెపంతో బిల్లుల చెల్లింపులను ఆలస్యం చేయాలని, స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయాలనే ఉద్దేశముతో ప్రీ ఆడిట్ విధానాన్ని ప్రవేశపెట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 73, 74 ప్రకారం స్థానిక సంస్థల్లోని పాలకవర్గ నిర్ణయాలు శిరోధార్యం. స్థానిక సంస్థల నిధులు స్థానిక అభివృద్ధికే ఖర్చు చేయాల్సి ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం సి ఎఫ్ ఎం ఎస్ విధానాన్ని తెరపైకి తెచ్చి స్థానిక సంస్థల నిధులను రాష్ట్ర ఖజానాకు మళ్ళించింది.ఆ విధానాన్ని అలుసుగా తీసుకుని ఆడిట్ అధికారులు ప్రతి బిల్లుకు కొర్రీ వేసి వెనక్కి పంపిస్తున్నారు.జిల్లాలో పార్వతీపురం సాలూరు పాలకొండ మున్సిపాలిటీలు ఉన్నాయి.బిల్లులను నెలలో కనీసం రెండు మూడుసార్లు ప్రీ ఆడిట్ చేయించవలసి వస్తుంది.దీంతో సాలూరు పాలకొండ మునిసిపాలిటీల నుంచి అధికారులు ప్రీ ఆడిట్ చేయించుకోవడానికి జిల్లా కేంద్రానికి చేతి చమురు వదిలించుకొని వస్తున్నప్పటికీ ఆడిట్ అధికారులు కుంటి సాకులు చెబుతూ ప్రతి బిల్లుకు కొర్రీలు వేయటంతో మున్సిపల్ అధికారులు ఇబ్బందులకు లోనయ్యే పరిస్థితి నెలకొంటుంది.ప్రతి బిల్లుకు రెండు శాతం వరకు ఆడిట్ అధికారులకు మామ్ముళ్ళు చెల్లిస్తున్నప్పటికీ వ్యయ ప్రయాసలు తప్పడం లేదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు, మెయింటెనెన్స్ బిల్లులు, ఇంజనీరింగ్, పారిశుద్ధ్య, రెవెన్యూ, పట్టణ ప్రణాళిక, పరిపాలన విభాగాలకు సంబంధించిన బిల్లులతో పాటు రెగ్యులర్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, పత్రికాప్రకటనల బిల్లులను మున్సిపల్ కమిషనర్ పరిశీలించి సంతకం చేసిన అనంతరం ఆడిట్ కు పంపించడం జరుగుతుంది.కానీ ఈ ఆడిట్ అధికారులు కౌన్సిల్ తీర్మానాలను, కమీషనర్ అధికారాలను సైతం లెక్కచేయకుండా ఏదో ఒక కారణం చెబుతూ బిల్లులను వెనక్కు పంపడం ఎంతవరకు సమంజసమని మున్సిపల్ కాంట్రాక్టర్లు, ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మున్సిపాలిటీలలో ప్రతి సంవత్సరం రాష్ట్ర ఆడిట్ అధికారులు ఆడిట్లను నిర్వహిస్తారని అయినా ప్రీ ఆడిట్ విధానం తీసుకురావడంతో మున్సిపల్ అధికారులకు అధిక ఖర్చును మోపుతున్నారనే అపవాదులు కూడా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ప్రీ ఆడిట్ విధానములో సడలింపులు చేయకపోతే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని పలువురు కాంట్రాక్టర్లు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హెచ్చరిస్తున్నారు.

రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

విశాలాంధ్ర-పాలకొండ : యావత్ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని ,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కౌలు రైతుల సంఘం, పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ఎం .కృష్ణమూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం,కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణ నుండి ర్యాలీ, ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నా. అనంతరం పాలకొండ రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ కార్యాలయం అధికారులకి విజ్ఞాపన పత్రంఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షులు ఎం. కృష్ణమూర్తి, రైతు నాయకుడు దావాల రమణారావు, అభ్యుదయ రైతు సీనియర్ నాయకులు ఖండాపు ప్రసాదరావు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సంబంధించి వ్యవసాయ పనులు ప్రారంభమై మూడు నెలలు అవుతుందని,దీనికి సంబంధించి వివిధ రకాల పంటలకు గాను పెట్టుబడులు అప్పులు చేసి రైతులు పెడుతున్నారని,పంటలకు పెట్టుబడులు పెట్టడానికి రైతుల దగ్గర డబ్బు లేక ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల నుండి ఎక్కువ వడ్డీ ఇచ్చి ఆశ్రయిస్తున్నారని కాబట్టి ప్రతిపక్షంలోనూ మరియు మొన్న ఎన్నికలు జరిగిన ముందు ఏదైతే తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పెట్టుబడి సాయం క్రింద 20 వేల రూపాయలు రైతు పొలాల మదుపులు కోసం రైతుల అకౌంట్లో వెయ్యాలని డిమాండ్ చేశారు. అలాగే పక్క రాష్ట్రం తెలంగాణలో మాదిరిగా రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణాలు మాఫీ చేయాలని, కౌలు రైతులకు భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణాలు బ్యాంకు ద్వారా ఇవ్వాలని, అలాగే వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని,జీవో నెంబర్ 22న రద్దు చేయాలని,అలాగే 2023లో ఖరీఫ్,రబీ సీజన్లో కరువు తుఫాన్లతో నష్టపోయిన రైతాంగానికి పంటల బీమా పరిహారం వెంటనే ఇవ్వాలని,ఉచిత పంటల భీమా అమలు చేయాలని ,పార్వతీపురం మన్యం జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులన్నిటికీ నిధులు కేటాయించి పూర్తి చేయాలని, తోటపల్లి ఎడమ కాలువ ఆధునీకరణ చేసి పాలకొండ మండలంలో ఏడు ఎనిమిది బ్రాంచ్ల ద్వారా చివరి ఆయకట్టు గ్రామాలకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని,అలాగే రైతు పండించిన ప్రతి పంటకు గిట్టు బాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతాంగం సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే అప్పారావు కె జయరామ్ జి కృష్ణ ఎం విజయకుమార్ వి చిన్న నారాయణరావు ఉరిడి బుల్లిబాబు తదితర రైతు నాయకులతో పాటు గిరిజన సంఘం ప్రతినిధులు ప్రతినిధులు ఎస్ గంగయ్య ఎస్ మజ్జ యఒరియా భానుచందర్ సూరయ్య వ్యవసాయ సంఘం నాయకులు దూసి దుర్గారావు కాద రాము ఎం వీర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

సదరం సెంటర్లు ఏర్పాటుకు చర్యలు

విశాలాంధ్ర-పార్వతీపురం: దివ్యాంగులకు అవసరమైన ధృవపత్రాలు అందజేయుటకు జిల్లాలో సదరం శిబిరాలు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు కలెక్టరు ఏ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో దివ్యాంగులు, ట్రాన్స్జెండర్లు, సీనియర్ సిటిజన్ల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ దివ్యాంగులు, ట్రాన్స్జెండర్లు, సీనియర్ సిటిజన్ల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. వారిని ఆర్థికంగా ఆదుకొనుటకు పెన్షన్లు, బస్సు, రైలు పాసులు అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, ఉద్యోగాలలో దివ్యాంగులు, ట్రాన్స్జెండర్లకు రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన ధృవపత్రాలు అందజేయుటకు జిల్లాలో సదరం శిబిరాలు ఏర్పాటుచేయుటకు చర్యలు తీసుకుంతున్నట్లు తెలిపారు.సీనియర్ సిటిజన్లు సామాజిక సంపద అని జిల్లా కలెక్టర్ అన్నారు. సీనియర్ సిటిజన్లు సమాజానికి వారి అనుభవాలను అందించి మార్గదర్శకులుగా నిలవాలని పిలుపునిచ్చారు. అక్టోబరు 2వ తేదీ నుండి నిర్వహిస్తున్న "సుందర పార్వతీపురం కార్యక్రమం"లో సీనియర్ సిటిజన్లు పాల్గొనాలని, పారిశుద్యం, ప్లాస్టిక్ నిషేదం, తడిచెత్త పొడిచెత్త విడిగా అందజేయుట, పరిసరాల పరిశుభ్రత, విద్యార్థులకు విజ్ఞానం అందజేయుటకు తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టరు కోరారు. ట్రాన్స్ జెండర్లు ఇంటి స్థలాలు, రేషనుకార్డులు, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేసే విధంగా ఒక కమిటీ నిర్మాణం చేయాలని అధికారులకు జిల్లా కలెక్టరు సూచించారు.ట్రాన్స్ జెండర్లకు గుర్తింపు కార్డులను జిల్లా కలెక్టర్ అందజేసారు. మొత్తం 49 మందికి గుర్తింపు కార్డులను అందజేశారు. వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. పది మంది పట్టభద్రులు ఉన్నామని తెలియజేయగా జిల్లా కలెక్టర్ అభినందించారు.దివ్యాంగులు, ట్రాన్స్జెండర్లు మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమశాఖ సహాయ సంచాలకులు కె.కవిత శాఖాపరంగా అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు తెలిపారు. దివ్యాంగులకు ఉద్యోగాలలో నాలుగు శాతం రిజర్వేషన్లను రోస్టరు పాయింటు వారీగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 17034 మంది దివ్యాంగులకు, 129 ట్రాన్స్జెండర్లకు, 79498 మందికి వృద్ధాప్య పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. బస్సు పాసులు, రైలు పాసులు అందిస్తున్నామని, దివ్యాంగ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 135 ట్రాన్స్ జెండర్లను గుర్తించడం జరిగిందని వారిలో 82 మందికి సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు అందిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుండి వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు, మూడు చక్రాల మోటారు సైకిళ్లు, సెల్ ఫోన్లు, లాప్ టాప్ తదితర ఉపకరణాలను అందించినట్లు తెలిపారు. స్వయం ఉపాధి పొందుటకు 8మందికి 22లక్షల రూపాయలు రుణం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, ఎ.ఎస్.పి. అంకిత సురాన మహవీర్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వై సత్యం నాయుడు, రెడ్ క్రాస్ చైర్మన్ డా. ఎం శ్రీరామమూర్తి, కమిటీ సభ్యులు గణపతి రావు, ఇతర అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

రాబోయేకాలంలో ఇది మంచి ప్రభుత్వంలో సంక్షేమాలు ఎన్నో...

విశాలాంధ్ర-అనంతగిరి : రాబోయే కాలంలో ఇది మామంచి ప్రభుత్వంలో ఆకర్షణీయమైన సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని ఎన్ ఆర్ పురం సర్పంచ్ బడ్నాయని సన్నమ్మ ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో అన్నారుప గురువారం నాడు ఎన్ ఆర్ పురం పంచాయతీలో నిర్వహించిన మా మంచి ప్రభుత్వం కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ అనంతగిరి మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పి శంకర్ రావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ ఆర్ పురం పంచాయతీ సర్పంచ్ సన్నమ్మ పాల్గొని ప్రజలకు వంద రోజులు పూర్తయిన ఎన్డీఏ ప్రభుత్వం కోసం వివరించారు ప్రభుత్వం ఏర్పడగానే వృద్ధులకు వికలాంగులకు వితంతు మహిళలకు నెలవారి పెన్షన్ ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి ప్రతి నెల ఒకటో తారీకు ఇంటి వద్దకు వచ్చి ఇస్తున్నారని అలాగే నిరుద్యోగులు కొరకు స్పెషల్ డీఎస్సి నోటిఫికేషన్ ఇచ్చారని త్వరలో మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు 1500 నెలవారీ. భృతి అందిస్తారని అలాగే ఉచిత బస సౌకర్యం మహిళలకు కల్పిస్తారని ప్రజలకు మేలు చేసే ప్రభుత్వాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. గ్రామాల్లో సమస్యలు ఎప్పుడు ఎక్కడ ఏమి జరిగినా సచివాలయం కొచ్చి పరిస్థితి తెలియపరిస్తే తక్షణం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వచ్చేనెల అర్హులైన వారికే పెన్షన్ నమోదు కార్యక్రమం జరుగుతాదని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ సర్పంచ్ తో పాటు ఐసిడిఎస్ సూపర్వైజర్ రామయ్యమ్మ కార్యదర్శి అర్జున్ మాజీ ఎంపిటిసి రామయ్య పాల్గొన్నారు అదే విధంగా మండలంలో కొత్తూరు పంచాయతీ కేంద్రంలో సర్పంచ్ సీతయ్య పంచాయతీ ప్రత్యేక అధికారి ఆర్డబ్ల్యూఎస్ జె ఈ భరత్ నిర్వహించగా అరకు లీగల్ సెల్ అధ్యక్షులు జెకె రత్న రాజ్ అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బుజ్జిబాబు పరిపాలనలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చినమాట నిలబెట్టుకున్నారని అన్నారు. అన్నా క్యాంటీన్లు పెట్టి ఐద రూపాయలకేపే భోజనం పెట్టి పేదవారు కడుపు నింపుతున్నారని ప్రతినెల ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు వేస్తున్నారని రాబోయే కాలంలో మరిన్ని మంచి కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు ఉపసర్పంచ్ నరేంద్ర పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి తెలుగుదేశం సీనియర్ నాయకులు గుజ్జుల రామ్నాయుడు సచివాల సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొని ఇంటింటికి వెళ్లి వందరోజుల పరిపాలనపై కరపత్రాలు అందజేశారు.

సీతానగరం : మండలంలోని కాశాపేట గ్రామంలో గురువారం ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాల్గొని ముందుగా ఇంటింటికి వెళ్లి స్టిక్కర్లు అంటించడంతోపాటు కార్యక్రమానికి సంబంధించి కరపత్రాలను అందజేసి ప్రభుత్వం గతవంద రోజులుగా ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను తెలిపారు. ఈకార్యక్రమంలో అధికారులు,టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సచివాలయసిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలోని 35 పంచాయతీల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పంచాయతీ సర్పంచులు, టిడిపి నాయకులు,సచివాలయసిబ్బంది, పంచాయతీ సెక్రెటరీలు తిరుపతిరావు, మనోహర్, పీటర్పాల్, శ్రీనివాసరావులు, శశిభూషణరావు, మురళి, సంతోష్ కుమార్, కామేశ్వరరావు, రమేష్, సుధారాణి, పై.సౌజన్య, ధనలక్ష్మి, గౌరేశ్వరి,

వెంకటనాయుడు, మోహనరావు, పద్మావతి, గౌతమి, రజిని, జెరూష, అశోక్,రోహిణి, సాయి ప్రియాంక, పైడిరాజు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని 35 గ్రామపంచాయతీలో ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛత హిసేవా కార్యక్రమాలతో పాటు మనమంచి ప్రభుత్వం కార్యక్రమంలు, స్వర్ణాంధ్ర 2047, క్యూ ఆర్ కోడ్ తదితర కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. వాటి వివరాలను సకాలంలో అప్లోడ్ చేస్తున్నారు. కలెక్టర్ శ్యాంప్రసాద్ ఆదేశాలతో పాటు, జిల్లా గ్రామపంచాయతీ అధికారి రామచంద్రరావు ఆదేశాలు సూచనలు మేరకు కార్యక్రమంలను నిర్వహిస్తూ ఇంటికి వెళ్లి వివరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, టీడీపి నాయకులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తిరుపతిరావు, మనోహర్, పీటర్ పాల్, శ్రీనివాసరావులు, శశిభూషణరావు, మురళి, సంతోష్ కుమార్, కామేశ్వరరావు,రమేష్, సుధారాణి, పై.సౌజన్య, ధనలక్ష్మి, గౌరేశ్వరి, వెంకటనాయుడు, మోహనరావు, పద్మావతి, గౌతమి, రజిని, జెరూష, అశోక్, రోహిణి, సాయి ప్రియాంక, పైడిరాజు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

'మన ఇల్లు మన గౌరవం'పై అవగాహన సదస్సు

హౌసింగ్ ఎఇ
సేగ్గె సూరిబాబు

విశాలాంధ్ర-జీకే వీధి : ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి గ్రామపంచాయతీలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని ఈనెల 28వ తారీకు శనివారం నిర్వహించటం జరుగుతుందని, గ్రామీణ గృహాల నిర్మాణాలపై అవగాహన కల్పించి గృహ నిర్మాణాలు వేగవంతం చేయటానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని గృహ నిర్మాణ శాఖ ఏఈ సూరిబాబు తెలిపారు. బుధవారం గూడెం కొత్త బివి మండల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో అప్పలరాజు, గృహ నిర్మాణ శాఖ వర్క్ ఇన్స్పెక్టర్ల సమక్షంలో గృహ నిర్మాణాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల పరిధిలో గ్రామీణ గృహాలు 2016-17, 2017-18, 2021- 22 సంవత్సరాల గాను 2400 గృహాలు మంజూరు అయ్యాయని అందులో 814 బిలో బేస్మెంట్ లెవెల్లో ఉన్నాయని, 569 గృహాలు బేస్మెంట్ లెవెల్ లో ఉన్నాయని, 8 గృహాలు లింటన్ లెవెల్ లో ఉన్నాయని, 554 గృహాలు రూఫ్ లెవెల్లో ఉన్నాయని, నూట 85 గృహాలు స్లాబు లెవెల్లో ఉన్నాయని వివరించారు. 2282 గృహాలు పెండింగ్లో ఉన్నాయని వివరించారు. గృహ నిర్మాణాలు చేసుకుంటే బిల్లును పెట్టటానికి బడ్జెట్లో ఎటువంటి ఇబ్బంది లేదని ప్రభుత్వం సూచించినట్లు ఆయన తెలిపారు. మార్చి 31 2025 తేదీ లోపల గృహాలు కట్టుకుంటే వారికి బిల్లులు పెట్టటానికి ఎటువంటి ఇబ్బంది లేదని, 2025 ఏప్రిల్ ఒకటో తారీకు దాటితే గృహ నిర్మాణాలు జరిగిన బిల్లులు పెట్టటానికి అవకాశం లేదని కావున లబ్ధిదారులు వేగవంతంగా గృహాలు కట్టుకునేలా కృషి చేయాలని తెలిపారు. 2025 మార్చి 31 లోపల గృహ నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 28వ తారీకు శనివారం మన ఇల్లు మన గౌరవం పేరిట గృహ నిర్మాణ లబ్ధిదారులతో ప్రతి పంచాయతీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు, గిరీష్, పడాల్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-దుంబ్రిగూడ: పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా మండలంలోని రంగీలి సింగ్ పంచాయతీ కుజ బంగి గ్రామంలోని గురువారం గర్భిణీలకు సీమంతలు నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలకు చోలింతలకు బాలింతలకు అందించే పవర్ఫార్ ఆహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని టిడిపి ఆ పంచాయతీ సీనియర్ నాయకులు జక్కయ్య, త్రినాధ రావులు సూచించారు. అనంతరం గర్భిణీలు తీసుకొని పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వర ఆలయంలో జనసేన నాయకుల శాంతి సంప్రోక్షణ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం బెలగాంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శాంతి సంప్రోక్షణ కార్యక్రమాన్ని బుధవారం జనసేన పార్టీ పార్వతీపురం నియోజకవర్గం పిఓసి ఆదాడ మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు కెవివి గిరి ఆచార్యులు ఆలయంలో శాంతి, సంప్రోక్షణ, పాలాభిషేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ పిఓసి ఆదాడ మోహన్ రావు మాట్లాడుతూ ప్రపంచ దేశాలలోనే అతి పవిత్రమైన తిరుమల తిరుపతి దేవాలయానికి చెందిన లడ్డు తయారీలో వైసిపి ప్రభుత్వంలోని పలువురు దుర్మార్గులు పంది కొవ్వు, ఆవు కొవ్వు తదితర వ్యర్థాలను కలిపి హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తించడం దౌర్భాగ్యం అన్నారు. కలియుగ దైవం శ్రీ వేంకటేశ్వర స్వామికి జరిగిన అపచారాన్ని ప్రక్షాళన చేసేందుకుగాను ఉప ముఖ్యమంత్రి, జనసేనాని కొణిదల పవన్ కళ్యాణ్ సనాతన ధర్మ పరిరక్షణకు పూనుకున్నారన్నారు. పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్ష లక్ష్యాన్ని వార్డు వార్డుకు పల్లె పల్లెకు తీసుకెళ్లేందుకు పార్వతీపురం నియోజకవర్గంలో చర్యలు చేపట్టడం జరిగిందని, దీనిలో భాగంగానే స్వామివారికి శాంతి, సంప్రోక్ష, పాలాభిషేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈనెల 30న ఆలయాల్లో దీపాలు వెలిగించి పూజలు నిర్వహించడం, అక్టోబర్ 1వ తేదీన అందరూ ఓం నమో నారాయణ అనే మంత్రాన్ని ఆలయాలు యోగ కేంద్రాలు ఇళ్లల్లో పఠనం, 2వ తేదీన, నగర సంకీర్తన 3వ తేదీన ఆలయాల్లో భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పొలిటికల్ మేనేజర్ వంగల దాలినాయుడు, రెడ్డి కరుణ, శ్రీనివాసరావు, కాళీ, దుర్గాప్రసాద్, అప్పలనాయుడు, వీర మహిళ చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన జనసేన నాయకులు

విశాలాంధ్ర-ఎటపాక : ఎటపాక మండలంలో జనసేన మండల అధ్యక్షులు మారాసు గంగాధర్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో వస్తున్నటువంటి శ్రీవారి లడ్డు ప్రసాదం కల్తీ జరిగిందని, డిప్యూటీ సిఎం పవన్కళ్యాణ్ 11 వ రోజు దీక్ష చేపడుతున్నారు. దానికి మద్దతుగా వెంకట్ రెడ్డిపేటలో ఉన్న శ్రీవెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుద్ధి చేసి పూజా కార్యక్రమం నిర్వహించి, ఒకరోజు ప్రాయశ్చిత్త దీక్షలో పాల్గొన్నారు. ఈ సంధర్బంగా గంగాధర్ మాట్లాడుతూ ఇటువంటి అపచారాన్ని హిందూ సమాజం మొత్తం ముక్తకంఠంతో ఖండిస్తుందని సనాతన ధర్మాన్ని పరిరక్షించాలంటే హిందువులందరూ తీవ్రంగా పరిగణించాలని, అలాగే అన్యమతస్తులను కలియుగ దైవం తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయంలో ఉంచకూడదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమరసత సేవ ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో ప్రసంగీకులు సేలం పుల్లారెడ్డి ఆధ్యాత్మికత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ యూత్ ప్రెసిడెంట్ కొమ్ము వెంకట్, ఉపాధ్యక్షులు గోవిందు, వెంకటేష్, కార్యదర్శులు జలగం శ్రీను, గోడేటి నాగరాజు, గొల్లవెల్లి పృద్వి, సత్యనారాయణమ్మ, గంజి వెంకటేశ్వరరావు బిజెపి నుంచి నోముల రామారావు, పాయం వెంకయ్య, నల్లజాల శ్యామ్, చింత దుర్గారావు, సీతాపురం ఆలయ అర్చకులు ఏసుపాక వెంకటేశ్వర్లు, ఎర్ర నరసింహారావు, మాదిరెడ్డి మధు, గణేష్, మాడుగుల కాసులు, గాడిద చిన్న నాగమ్మ, పకీరమ్మ పాల్గొన్నారు.

మాజీ జడ్పిటిసి కుటుంబాన్ని ఎమ్మెల్యే విజయ్చంద్ర పరామర్శ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని కాసాపేట గ్రామంలో మాజీ జడ్పిటిసి కుటుంబాన్ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర మండలనాయకులతో కలిసి గురువారం పరామర్శించారు. ఇటీవల మాజీ జడ్పిటిసి తెంటుసావిత్రమ్మ తల్లి, మాజీ టీడీపీ అధ్యక్షుడు వెంకటప్పల నాయుడుఅత్త తేలు అన్నపూర్ణమ్మ అనారోగ్యతో మరణించిన సంగతి తెలిసిందే. దీంతో ఆమెకుటుంబానికి చెందిన మాజీ మండల పార్టీ అధ్యక్షులు తెంటు వెంకట అప్పలనాయుడును, మాజీ సహకార సంఘం అధ్యక్షుడు తేలు కామినాయుడులను ఎమ్మెల్యే విజయ్చంద్ర పరామర్శించారు. ఈకార్యక్రమంలో ఆయనతో పాటు మండల టిడిపి నాయకులు సాలహారిగోపాల్, పెంట సత్యంనాయుడు, అరవింద్ కుమార్, బుడితి శ్రీను, సబ్బాన శ్రీను, శంకర రావు,జగన్నాథం తదితర నాయకులతో పాటు కాశాపేట గ్రామానికి చెందిన తేలు చంద్రశేఖర్రావు, కామేశ్వరరావు, తేలు తిరుపతి, మడకరాంబాబు, తేలు సింహాచలం, గోపాల్, ఎల్లంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వరద బాధితులకు 25 వేల రూపాయలు నగదు అందజేత : మండలంలోని కాసాపేట గ్రామానికి చెందిన టిడిపి నాయకులు విజయవాడ వరద బాధితులకు సహాయార్థం 25వేల రూపాయల నగదును ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు అందజేశారు.మాజీ సర్పంచ్ తేలు చంద్రశేఖర్రావు, తేలు కామేశ్వరరావు, తేలు తిరుపతి, మడక రాంబాబు, తేలు సింహాచలం, గోపాల్, ఎల్లంనాయుడు తదితర పెద్దలంతాకలిసి తుఫాన్ బాధితుల కోసం ఈ విరాళం అందించినట్లు తెలిపారు. నియోజకవర్గంలోని టిడిపి, బిజెపి, జనసేన నాయకులు విజయవాడ వరద బాధితులకు విరాళాలు అందచేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించండి : పిఓ, సబ్ కలెక్టర్

విశాలాంధ్ర-మారేడుమిల్లి : స్థానిక ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను గురువారం ఐటీడీఏ పిఓ. కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కల్పశ్రీ సందర్శించారు. ముందుగా పి ఓ విద్యార్థులతో మాట్లాడి తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతులో పాఠాలు చెప్పాలని అధికారులను పిఓ ఆదేశించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహార పదార్థాలను అమలు చేయాలన్నారు. పాఠశాల నందు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది ఎంతమంది ఉన్నది ఆరా తీశారు. పాఠశాల సిబ్బంది ప్రతిరోజు సకాలంలో ఎఫ్ ఆర్ ఎస్ హాజరు వేయాలన్నారు.అనుమతి లేకుండా ఇతరులను పాఠశాల లోపలకి అనుమతించరాదని ఆదేశించారు. ఎప్పటికప్పుడుపాఠశాల ఆవరణం లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని సూచించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు ఎప్పటికప్పుడు అర్థం చేసుకుంటూ చదువుకుంటే మంచి మార్కులతో పాస్ అవ్వచ్చని, అదేవిధంగా ఉపాధ్యాయులు చెప్పినపాఠాలను శ్రద్ధగా వినాలని అర్థం కాకపోయినా ఎడల మళ్లీ చెప్పమని ఉపాధ్యాయులను కోరాలని విద్యార్థులకు సూచించారు. అలాగేప్రతి విద్యార్థి ఏ ఉద్యోగం చేయాలో నిర్ణయించుకుని ఒక గోల్ పెట్టుకోవాలని సూచించారు. విద్యార్థులకు అనారోగ్యంగా ఉంటే వెంటనే ఆస్పత్రికి తీసుకుని వెళ్లాలని అధికారులకు సబ్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

చట్రపల్లి బాధితులకు డివిజనల్ సర్పంచ్లు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర- జీకే విధి: జీకే వీధి మండలం గాలికొండ పంచాయితీ చట్రపల్లి గ్రామ వరద బాధితులకు పాడేరు డివిజనల్ సర్పంచులు కొంతమంది డొనేషన్ వేసుకొని వరద బాధితులకు నిత్యవసర సరుకులతో పాటు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సర్పంచ్ల సంక్షేమ సంఘ కార్యవర్గ సభ్యులు రామకృష్ణ మాట్లాడుతూ సర్పంచుల తరఫున తమకు తోచిన సహాయం చేయడం జరిగిందన్నారు. అలాగే అనేక రాజకీయ పార్టీలు, ఉద్యోగస్తులు, స్వచ్ఛంద సంస్థలు ఆ గ్రామస్తులకు సహాయం చేస్తూ అండగా నిలుస్తున్నందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఆ గ్రామస్తులకు పునరవాసం కల్పించాలని కోరారు. వరద వల్ల ఊరికి మధ్య పెద్ద గాడి ఏర్పడటం వల్ల ఎప్పుడు వర్షాలు పడ్డ ఆ గ్రామం కొట్టుకొని పోయే పరిస్థితి ఉందనీ, గ్రామస్తులకు వేరే చోట స్థలం కేటాయించి ఆ స్థలంలో వాళ్లకు స్లాబ్ ఇల్లులు నిర్మాణం చేపట్టాలని కోరారు. ఆ గ్రామస్తులకు న్యాయం జరిగే వరకూ గిరిజన ప్రాంతంలో ఉన్న అన్ని పార్టీల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు తోడుగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మఠం పంచాయతీ సర్పంచ్ మాట్లాడుతూ సర్పంచులు తరపున మీ గ్రామానికి ఎప్పుడు అండగా నిలుస్తామని, అలాగే మీ గ్రామానికి న్యాయం జరిగే వరకూ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీకే విధి పంచాయతీ సర్పంచ్ కొర్ర సుభద్ర, రింతడ పంచాయతీ సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, హుకుంపేట పంచాయతీ సర్పంచ్ సమ్మెట వెంకట పూర్ణిమ, పెదవలస పంచాయతీ సర్పంచ్ పాంగి కృష్ణవంశీ, స్థానిక ఎంపిటిసి అంపరంగి బుజ్జిబాబు, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి జి సత్యనారాయణ, గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి బాలయ్య, స్థానిక మాజీ సర్పంచ్, గ్రామస్తులు, సచివాల సిబ్బంది పాల్గొన్నారు

హాస్టల్ సిక్ రూమ్ తనిఖీ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : హాస్టళ్లలో సిక్ రూమ్స్ తప్పనిసరిగా ఉంచాలని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. గురువారం డోకిశీల గిరిజన సంక్షేమ హాస్టల్‌లో జరిగిన ఫోకల్ స్ప్రేయింగ్ ను సందర్శించిన ఆయన ఇటీవల మలేరియాకు గురైన కార్తీక్ (9సం.) విద్యార్థికి జరిగిన చికిత్స గురించి ఆరా తీశారు. హాస్టల్‌లో సిక్ రూమ్‌కు, కిటికీలకు మెష్‌లు బిగించాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ప్రతీరోజు పిల్లల ఆరోగ్య స్థితి గతులను చూడాలని, హాస్టల్ ఏఎన్ఎమ్ శ్రీలేఖకు సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ల్యాబ్‌ను తనిఖీ చేసారు. మలేరియా కేసులకు అందిస్తున్న మందుల వివరాలను పరిశీలించి సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ అధికారి ధనుంజయకుమార్, విస్తరణాధికారి శ్రీనివాసరావు, సూపర్ వైజర్ కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సై ప్రయోగమూర్తికి ప్రశంసలు

విశాలాంధ్ర-పాలకొండ : పాలకొండ పోలీస్ రాణా అధికారి ప్రయోగమూర్తికి జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి ప్రశంసాపత్రాన్ని అందజేశారు ప్రయోగమూర్తి సామాజిక దృక్పథంతో పనిచేయడం ఆనందదాయకమని ప్రతి ఒక్కరూ ప్రజలతో మమేకమై పనిచేయాలని ఈ సందర్భంగా ఎస్పి అన్నారు.

శ్రీ కోటదుర్గమ్మ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-పాలకొండ : ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం పాలకొండ ఇలవేల్పు శ్రీ కోటదుర్గమ్మ తల్లి వారి హుండీల లెక్కింపు గురువారం ఆలయ కార్యనిర్వహణ అధికారి వివి సూర్యనారాయణ ఆధ్వర్యంలో హుండీల లెక్కింపు నిర్వహించారు. 22 రోజులకుగాను ఒక లక్ష 85 వేల 222 రూపాయలు వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ రామారావు ప్రధాన అర్చకులు దార్లపూడి లక్ష్మీ ప్రసాద్ శర్మ పాలకొండ పోలీసు వారు తదితరులు ఉన్నారు.

సీఐను మర్యాద పూర్వకంగా కలిసిన ముువ్వా శ్రీనివాస్ బృందం

విశాలాంధ్ర-ఎటపాక : అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి ముువ్వా శ్రీనివాస్ తన బృందంతో అల్లూరి జిల్లా ఎటపాక సీఐ యం కన్నపురాజుని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, పుష్ప గుచ్ఛం అధించి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మండలంలో వున్నా సమస్యలను ఆయనకు దృష్టికి తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఎటపాక గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి గోడేటి రవి కుమార్, టీడీపీ నాయకులు పోసుపులేటి రాంబాబు, ఊకె ముత్తయ్య, పెద్దినేని వెంకటేశ్వర్లు, బదారి భద్రరావు, సత్యనారాయణ, రమేష్, ముువ్వా రాము, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి మహిళ మృతి

విశాలాంధ్ర-బెలగాం : చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది. పార్వతీపురం రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మున్సిపాలిటీ వివేకానంద కాలనీకి చెందిన మానేపల్లి అన్నపూర్ణ (40) గురువారం ఉదయం పార్వతీపురం శివారులో గల అగ్రహారం చెరువులో స్నానానికై వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి పడడంతో మృతి చెందింది. సమాచారం అందుకున్న ఆమె అక్క కుమారుడు చక్రధర్ ఫిర్యాదు మేరకు పార్వతీపురం రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పార్వతీపురం జిల్లా ఆసుపత్రి మార్చ్యురీకి తరలించి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతురాలికి రెండు సంవత్సరాలైంది భర్త మృతి చెంది. స్థానిక ఒక కోవెలలో పని చేస్తూ జీవనం సాగిస్తుంది. పార్వతీపురం రూరల్ పోలీస్ స్టేషన్ హెచ్సి-75 జి. జయరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పెదభోగిలలో ఈపంట ఈకెవైసీ

విశాలాంధ్ర-సీతానగరం : మండలంలోని పెద్ద భోగిల గ్రామపంచాయతీలో రైతులకు సంబంధించి ఈ పంట నమోదు, ఈకేవైసీ జరుగుతున్న తీరునుమండల వ్యవసాయ అధికారి ఎస్ అవినాష్ పరిశీలించి సూచనలు చేశారు. ఈనెల ఆఖరిలోగా నమోదు చేసుకోవలెనని తెలిపారు. రైతులకు ఉండే సందేహాలను విపృత్తి చేశారు.

ఉద్యోగోన్నతితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలి

మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి

విశాలాంధ్ర-పార్వతీపురం : ఉద్యోగోన్నతి పొందిన ఎస్ఐలు, ఎఎస్ఐలు, ఆర్ఎస్ఐ హెడ్ కానిస్టేబుల్ తదితరులను ఎస్పీ మాధవ్ రెడ్డి అభినందిస్తూ ఉద్యోగ పదోన్నతితో మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటీవల ఉద్యోగోన్నతి పొందిన నలుగురిని జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం అభి నందించారు. ఇటీవల విశాఖపట్నం రేంజ్ పరిధిలోని శ్రీకాకుళం,విజయనగరం జిల్లాల్లో పనిచేస్తున్న ఎఎస్ఐలకు, ఏఆర్ఎస్ఐకు విశాఖ పట్నం డిఐజి గోపినాథ్ జట్టి ఉద్యోగోన్నతులు కల్పించి, వారు విధులు నిర్వహించేందుకు జిల్లాలను కేటాయించారని చెప్పారు. జిల్లాకు కేటాయించిన వారికి త్వరలోనే పోస్టింగులు కేటాయిఇస్తామని చెప్పారు.

ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ అమలు

విద్యార్థులకు దీర్ఘకాల వ్యాదులుంటే మెరుగైన వైద్యం ఐటిడిఏ పిఓ అభిషేక్

విశాలాంధ్ర బ్యూరో-పాడేరు: గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో నాణ్యమైన మెనూ అమలు చేయాలని ఐటిడిఏ పి.ఓ. వి.అభిషేక్ ఆదేశించారు. ఐటిడి సమావేశ మందిరంలో 11 మండలాల ఎటిడబ్ల్యూఓలు, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్లతో గురువారం విద్య, వైద్యం, మెనూ అమలుపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలలకు నాణ్యమైన నిత్యావసర సరుకులు సరఫరాకు టెండరు ఖరారు చేసామని చెప్పారు. సరుకులు సరఫరా లో నాణ్యతలు లేకపోతే తిరస్కరించాలని సూచించారు. పామాయిల్ కి బదులు సన్ ఫ్లవర్ ఆయిల్ సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన మెనూ అందిస్తే ఆరోగ్య సమస్యలు ఉండవన్నారు. ప్రధానోపాధ్యాయులే డిప్యూటీ వార్డెన్గా విధులు నిర్వహిస్తే సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. విద్యార్థులకు ఆరోగ్య సమస్యలుంటే వెంటనే ఆసుపత్రి తరలించి వైద్యం అందించాలని సూచించారు. అన్నారు. పాఠశాలల్లో బేస్లైన్ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాలను బట్టి ఎబిసిడి కేటగిరీలుగా విభజించి సిడి కేటగిరీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. చదువుతున్న విద్యార్థులతో వెనుకబడిన విద్యార్థులను చదివించాలని చెప్పారు. మూడవ తరగతి పాఠ్యాంశాలను పది విద్యార్థులు చదవ లేక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసారు. అక్టోబరు 1 తేదీ నుండి 31 వ తేదీవరకు వెనుకబడిన విద్యార్థులతో బాగా చదివించి నవంబరు 15న విద్యార్థుల పఠనా సామర్థ్యాలు పరిశీలించారు. ఆశ్రమ పాఠశాలల్లో ప్రత్యేకంగా సిక్ రూం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆనారోగ్య సమస్యలుంటే సిక్రూంలో ఉంచి ఒక పూట గమనించి వెంటనే ఆసుపత్రికి తరలించాలని చెప్పారు. దీర్ఘకాల ఆరోగ్య సమస్యలుంటే తన దృష్టికి తీసుకుని వస్తే విశాఖపట్నం తరలించి వైద్యం అందిస్తామన్నారు. ప్రతీ నెలా మూడవ శనివారం శ్రమదానంతో మనబడి పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాలికల ఆశ్రమ పాఠశాలల నుండి తలిదండ్రులతో మాత్రమే బయటకు పంపించాలని చెప్పారు.

డి. ఎం. అండ్ హెచ్ ఓ కార్యాలంలో నిరంతరం వైద్య సమస్య పరిష్కారాని, అంబులెన్సులను సమకూర్చడానికి కాల్ సెంటర్ ఏర్పాటు చేసామన్నారు. ఐదుగురు సిబ్బంది నిత్యం ఫోన్ కాల్స్ స్వీకరిస్తారని, వైద్య సౌకర్యాలు పొందాలని అన్నారు. స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల హాజరు పర్యవేక్షించాలని చెప్పారు. కేరీర్ గైడెన్స్ పై ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తామన్నారు. ప్రకాశం జిల్లా నుండి మార్గదర్శి అనే కేరీర్ గైడెన్స్ సంస్థ ఆధ్వర్యం రంపచోడవరంలో శిక్షణ అందించడానికి చర్యలు చేపట్టామన్నారు. ప్రతీ మండలం నుండి ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ అందించి అనంతరం వారితో మిగిలిన ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ శిక్షణ ఇస్తామని చెప్పారు.

సిఎం రిలీఫ్ ఫండ్‌కు పెదపెంకి విద్యార్థుల విరాళం

విశాలాంధ్ర-పార్వతీపురం/బలిజిపేట : విజయవాడ వరద బాధితుల సహాయార్థం బలిజిపేట మండలం పెద పెంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విరాళాలు పోగుచేసి 20 వేల రూపాయలను కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్‌కు అందజేశారు. గురువారం పెదపెంకి పాఠశాల హెచ్ఎం ఎం. భాస్కరరావు, బలిజిపేట మండల విద్యాశాఖ అధికారి 1 సామల సింహాచలం నేతృత్వంలో విద్యార్థులు 20 వేల నగదును జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వరద బాధితుల సహాయార్థం ఎంతో మంచి ఆలోచనతో విద్యార్థులు విరాళాలు సేకరించి ఇవ్వడం పట్ల జిల్లా కలెక్టర్ విద్యార్థులను, పాఠశాల హెచ్ఎం ను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జి. పగడాలమ్మ, ఎపిఓ శంకరరావు, సూరజ్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో 'ఇది మంచి ప్రభుత్వం'

విశాలాంధ్ర-కురుపాం : కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ను జనసేన నియోజకవర్గ ఇన్చార్జి కద్రక మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం తిత్తిరి పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా వంద రోజులు పూర్తిచేసుకున్న కూటమి ప్రభుత్వం హాయాంలో అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు.ఇదీ మంచి ప్రభుత్వం కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందులో బాగంగా బల్లేరు గూడ గ్రామ గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న వైద్య, విద్య, రవాణా, వసతి, మంచినీటి సమస్యలను కురుపాం జనసేన నాయకుల దృష్టికి తీసుకుని వచ్చారు. సమస్యలు ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కురుపాం మండల అధ్యక్షుడు నేరెడుబిల్లి వంశీ, జియ్యమ్మవలస మండల పార్టీ అధ్యక్షులు: వారణాశి.శివకుమార్, నియోజకవర్గ సీనియర్ నాయకులు: తాడేల శ్రీరాములనాయుడు, టీడీపీ నాయకులు: నిమ్మల నీలకంటేశ్వరరరావు స్థానిక గ్రామ జనసేన నాయకులు బిడ్డిక సురేష్, ఆరిక. ప్రసాద్, బిడ్డిక వెంకట్, బిడ్డిక బోగన్న, మాజీ సర్పంచ్ అడ్డాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-కూనవరం : కూనవరం మండలం శబరి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ 17 మంది రిపోర్టర్లతో గురువారం ఏర్పాటయింది. ఈ ప్రెస్ క్లబ్‌కి షేక్ అహ్మద్ బాషా అధ్యక్షులుగా, బుడుగుల బద్రి, గద్దం వెంకటేశ్వరరావు ఉపాధ్యక్షులుగా, కార్యదర్శిగా ఎస్.కె.రసూల్, ఎలిపే రమేష్, వేముల సతీష్ సహాయ కార్యదర్శులుగా, ముత్యాల శ్రీను కోశాధికారిగా, సభ్యులుగా నెల్లూరి రమేష్, బుగ్గ ప్రసాద్, ఎం వివి రాజు, సిహెచ్ బాలు, ముప్పెనబోయిన నాగరాజు, కే రాజు, కొండయ్య, జి శ్రీనివాస్‌లు, గౌరవ సలహాదారులుగా సీనియర్ రిపోర్టర్లు దీకొండ వెంకటరమణ, కోట బాబురావు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

పాఠశాలను గిరిజన సహాయ సంక్షేమ అధికారి తనిఖీ

విశాలాంధ్ర-కూనవరం : మండలంలోని ఆశ్రమ పాఠశాలలను గిరిజన సహాయ సంక్షేమ అధికారి కె.సుజాత గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. నర్సింగపేట ఆశ్రమ బాలికల హైస్కూల్ రేపాక ఆశ్రమ బాలుర హైస్కూల్ విజిటింగ్ కి వచ్చిన సందర్భంగా ఆ పాఠశాలలో స్టోర్ రూం, కిచెన్ రూమ్, తరగతి గదులు పరిశీలించారు. ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లు, స్టోర్ రూంలోని అన్ని రకాల ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. పాఠశాల విద్యార్థులను ఏమైనా అనారోగ్య సమస్యలు ఉన్నాయా అని అడిగితెలుసుకున్నారు. ఈ సీజనల్‌గా వచ్చే మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్య జ్వరాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.

ఆశా కార్యకర్తల గ్రీవెన్స్ నిర్వహణ

విశాలాంధ్ర-బెలగాం : ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె. విజయపార్వతి ఆధ్వర్యంలో గురువారం జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. వైద్యారోగ్యశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఆశా గ్రీవెన్స్ సమావేశంలో పలువురి ఆశా కార్యకర్తలు వారి వినతులను తెలియజేసారు. అదేవిధంగా కొంత మంది ఆశాలు మాట్లాడుతూ వృత్తిరీత్యా కొన్ని సందర్భాల్లో ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేశారు. ఆశా కార్యకర్తల వినతులను లిఖిత పూర్వకంగా డిఎంహెచ్ఓ కు సమర్పించారు. గ్రీవెన్స్ ద్వారా అందజేసిన వినతుల్లో ప్రస్తావించిన అంశాలను పరిశీలించి తగు పరిష్కారం చూపిస్తామని డిఎంహెచ్ఓ అన్నారు. క్రమానుగతంగా ఆశా కార్యకర్తల గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు వృత్తి రీత్యా వారు నిర్వర్తించాల్సిన కార్యకలాపాలు వివరిస్తూ క్షేత్ర స్థాయిలో ప్రజల ఆరోగ్య సమస్యలను సకాలంలో తెలుసుకోవడంలో ఆశా పాత్ర కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ టి. జగన్మోహనరావు, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, డిసిఎం విజయలత, డెమో యోగీశ్వరరెడ్డి తదితరులు ఉన్నారు.

ఐఓసీ బంక్ కోసం గ్రామ సభలో తీర్మానం

విశాలాంధ్ర-అనంతగిరి : టోకూరు పంచాయతీ తెంతెలిగుడ గ్రామ పరిధిలో ఐ ఓ సి కంపెనీ పెట్రోల్ బంకు నిర్మాణం నిమిత్తం టోకూరు సర్పంచ్ కిల్లో మోస్య అధ్యక్షతన పిషా గ్రామ సభ జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కిల్లో అప్పలస్వామి తండ్రి గాసి లేటు పేరున్న మంజూరు అయిందని గ్రామ పంచాయతీ అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నారని మీరు అందరూ ఆమోదం తెలిపితే అనుమతి మంజూరు చెయ్యడం జరుగుతోందని అన్నారు అందుకు స్పందించిన సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు ఈ కార్యక్రమంలో పిశా ఉపాధ్యక్షులు సొరవెలి గంగులు కార్యదర్శి కిల్లో క్రిష్ణ పంచాయతీ కార్యదర్శి లావణ్య మాజీ సర్పంచ్ సారా దొన్ను వార్డు సభ్యులు శిరగం ప్రసాద్ పూజరి లక్ష్మణ్ సమర్ది దొన్ను సరాజి దొన్ను చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ కుటుంబాన్ని మాజీ ఉప ముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి పరామర్శ

విశాలాంధ్ర-కురుపాం : స్థానిక గౌడు వీధిలో ఇటీవల జరిగిన భౌతిక దాడిలో తీవ్రంగా గాయపడి కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ మరణించిన గౌడు శ్రీధర్ కుటుంబ సభ్యులు ను మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీవాణి గురువారం సాయంత్రం పరామర్శించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎల్లప్పుడు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,ఏ సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించ వచ్చునని తెలిపారు.నిండుగర్భినీ అయిన శ్రీధర్ భార్య, సంవత్సరం పాటు ను చూసి ఆవేదన వ్యక్తంచేశారు.ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ సుజాత, సర్పంచ్ సుజాత, ఎంపీటీసీ సభ్యులు బంగారు నాయుడు, సంతోషి, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్, నాయకులు నాగేశ్వర రావు, గౌరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘాటీ రోడ్‌లో వాహన రాకపోకలకు అంతరాయం

విశాలాంధ్ర-మారేడుమిల్లి : మారేడుమిల్లి-చింతూరు మధ్య ఘాట్ రోడ్లో ఇజ్జులూరు జంక్షన్ వద్ద చింతూరు వైపు నుండి లోడు తోవస్తున్న లారీ సాంకేతిక లోపం తలెత్తడంతో రోడ్డు మధ్యలో ఇరక్కు పోయింది. ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి భారీగా వాహనాలు నిలిచిపోయాయి.

భక్తిశ్రద్ధలతో ముడుపుల పూజలు

విశాలాంధ్ర-సీతానగరం: శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఆలయఅర్చకులు పీసపాటి శ్రీనివాసాచార్యులు, రామానుజాచార్యులు, కందాల మురారి, కృష్ణమాచార్యులు, మనోజ్ వంశీకృష్ణమాచార్యులు, కాండూరి రఘురాంల ఆధ్వర్యంలో ముడుపులు పూజలను ఘనంగా నిర్వహించారు. ఈపూజలకు భక్తులుతెచ్చిన వివిధ రకాల పూలదండలు, పూలతో స్వామి వారిని ఘనంగా అలంకరించారు. భక్తులు స్వామివారిని పూజించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఓం శ్రీలక్ష్మీనరసింహ స్వామియే నమః అంటూ ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

సిఎం సహాయ నిధికి విరాళం

విశాలాంధ్ర-బెలగాం : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు విజయవాడ వరద బాధితుల సహాయం కోసం సిఎం సహాయ నిధికి పార్వతీపురంలో ఉన్న శ్రీజన్ గ్లోబల్ స్కూల్ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు కలసి సేకరించిన లక్ష రూపాయల చెక్కును గురువారం జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్‌కి అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ వరద బాధితులకు సహాయం కోసం ముందుకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. స్కూల్ కరెస్పాండంట్ యు.శ్రీను, స్కూల్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర-మక్కువ : మన్యం జిల్లా మక్కువ మండలంలో శుక్రవారం విద్యుత్‌కు అంతరాయం కలుగునని కే గోపాల్‌రావు నాయుడు తెలియపరిచారు. మక్కువలో గల 33/11కెవి సబ్ స్టేషన్‌లో మెయింటైనెన్స వలనరేపు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగును. అందరూ సహకరించ గలరని ఎలక్ట్రికల్ ఏఈ కే గోపాలరావు నాయుడు కోరారు.

సంతలో డంపింగ్ యార్డ్

నిత్యవసర వస్తువులు కొనుగోలుకు వచ్చి ఆసుపత్రి పాలవుతున్న గిరిజనులు పట్టించుకోని గుత్తులపుట్టు పంచాయితీ అధికారులు

విశాలాంధ్ర-పాడేరు : గిరిజనులు వారి నిత్యవసర వస్తువుల కోసం వారానికి ఒకరోజు జరిగే వారపు సంతల్లో నిత్యవసర వస్తువులు కొనుగోలు చేయడం ఆనవాయితీ. వివిధ మారుమూల ప్రాంతాల నుండి వారానికి ఒకసారి జరిగే వారపు సంతకు వచ్చి వారానికి సరిపడ్డ నిత్యవసర వస్తువులు, కూరగాయలు కొనుగోలు చేసి పట్టుకొని వెళ్లే పరిస్థితి ఇప్పటికీ గిరిజన పల్లెల్లో ఉంది. దానికోసం అధిక సంఖ్యలో గురువారం పూట జరిగే గుత్తులపుట్టులో జరిగే వారపు సంతకు ఒడిశా, ఆంధ్ర మారుమూల ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు. అయితే నిత్యవసర సరుకులు కూరగాయలు ప్రజలుకొనుగోలు చేసే ప్రదేశంలోనే డంపింగ్ యార్డ్ ఉండటంవలన అక్కడ నుండి వచ్చే దుర్గంధం, డంపింగ్ యార్డ్ నుండి వచ్చే విషతులియావాయువులు, పీల్చి అనేక రకములైనటువంటి అనారోగ్య సమస్యల బారిన పడుతున్నామని వారపుసంతకు వచ్చే ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడ డంపింగ్ యార్డ్ పరిసరాల్లో అపరిశుభ్రత వలన పెరుగుతున్న దోమలు విపరీతమై వారానికి ఒక్కరోజు జరిగే వారపు సంతకు వచ్చి దోమకాట్లకు పాలులై మలేరియా, డెంగ్యూ, టైపాడ్, సీజనాల వ్యాధుల బారిన పడి ఆసుపత్రుల పాలవుతు ప్రాణాలే పోతున్న పరిస్థితి నేడు నెలకొనున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి, డంపింగ్ యార్డ్ ని మరోచోటకి మార్చాలని మారుమూల ప్రాంతాల నుండి సంత కొచ్చిన ప్రజలతో పాటు చుట్టుపక్కల ప్రజలు వ్యాపారస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపైఐటీడీఏప్రాజెక్ట్ అధికారి స్పందించి గురువారం జరిగే గుత్తుల పుట్టు సంత బయలు సంత తో పాటు మిగిలిన రోజుల్లో జరిగే సంతల్లో కూడా దృష్టి సారించాలని, గిరిజన మేధావులు ప్రజా సంఘ నాయకులు కోరారు.

నేడు ఆడలి వ్యూ పాయింట్ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-సీతంపేట: ప్రపంచ పర్యాటక దినోత్సవం సీతంపేట ఐటిడిఏ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఆడలి వ్యూ పాయింట్‌ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. 27వ తేది ఉదయం 8 గంటలకు ఆడలి వ్యూ పాయింట్ లోని రెస్టారెంట్, నైట్ క్యాంపింగ్ టెంట్లు ప్రారంభిస్తామని తెలిపారు. వ్యూ పాయింట్ వద్ద పర్యాటకుల కోసం ఫుడ్ పెస్టివల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వివిధ స్టాల్స్ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 4 గంటలకు ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ లో ఐ లవ్ సీతంపేట పేరుతో ఏర్పాటు చేసిన ఫోటో పాయింట్ ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. 5డి థియేటర్‌ను పునఃప్రారంభిస్తామని చెప్పారు. జబర్దస్త్ కళాకారులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల విద్యార్థులచే ఫ్యాషన్ షో, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ స్టాల్స్, సవర ఆర్ట్స్ స్టాల్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. చిన్నపిల్లల కోసం వివిధ క్రీడల స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఈ వేడుకల్లో ఎక్కడా కూడా ప్లాస్టిక్ ఉపయోగించకుండా పకడ్బందీ చర్యలు తీసుకొంటున్నామని తెలిపారు. జీరో ప్లాస్టిక్ ఉత్సవాలుగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమానికి గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు.సీతంపేట ఏజెన్సీలో మరిన్ని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసి పర్యాలకులకు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీతంపేట పార్క్ అభివృద్ధికి రూ.1.50 కోట్లు మంజూరు చేసినట్లు పీవో తెలిపారు. ప్రపంచ పర్యాటక దినోత్సవానికి ఎక్కువ మంది పర్యాటకులు హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ప్రాజెక్ట్ అధికారి కోరారు.

ప్రజల సమస్యలు ప్రభుత్వానికి పట్టదా..?

ఛలో కలెక్టరేట్ గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రజల సమస్యలపై ప్రభుత్వాలకు, ఉన్నత అధికారులకు చిత్తశుద్ధి ఉండాలని ఎపిఎస్ ఆర్టీసీ యూనియన్ రాష్ట్ర నాయకులు తులసిరామ్ అన్నారు. పట్టణ తాగునీటి సమస్య పరిష్కారానికై ఐద్వా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే దీక్షలు రెండో రోజు కొనసాగింది. ఎపి ఆర్టీసీ యూనియన్ రాష్ట్ర నాయకులు తులసిరామ్ దీక్షల శిబిరానికి వచ్చి సంఘీభావం తెలిపారు. అనంతరం ఛలో కలెక్టరేట్ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తులసిరామ్ మాట్లాడుతూ ప్రజల సమస్యలు ప్రభుత్వాలు పరిష్కారం చేయడం లేదంటే దాని అర్థం ప్రజలమీద ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదనేది సత్యమని తెలిపారు. గత ప్రభుత్వం ప్రజల వద్ద పాలనని మభ్యపెడితే, నేటి ప్రభుత్వం ప్రజలే నిర్మాతలుగా అట్టహాసం చేస్తుందని సమస్యలు మాత్రం పరిష్కారం చేయడంలో విఫలం చెందుతున్నాయన్నారు. మంచినీళ్లు ప్రజలకు ముఖ్యమైన అవసరమని, మున్సిపాలిటీ శాఖ ఆ అవసరాన్ని అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. నిరంతరం ప్రజల నుండి అనేక రూపాలలో వసూలు చేపడుతున్న పన్నులను మున్సిపాలిటీ అదికారులు ఎవరి ఖాతాలో జమ చేస్తున్నారో బహిరంగ ప్రకటన ఇవ్వాలని, అలాగే వెంటనే తాగునీటి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. అనంతరం అక్టోబర్ 1 చలో కలెక్టరేట్ ధర్నా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి రెడ్డి శ్రీదేవి, సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి.వెంకటరమణ, సిఐటియు నాయకులు బి.సూరిబాబు, పి.రాజశేఖర్, ఐద్వా నాయకులు ఎం.గౌరీ, బి.ఉమ, ఎం. విమల, జానకి, పి.శాంతకుమారి, పార్వతీ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే తల్లి బిడ్డల ఆరోగ్యం

మాసోత్సవాల్లో సిడి పిఓ అనంతలక్ష్మి

విశాలాంధ్ర-పాచిపెంట : అంగన్వాడి సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారంతోనే తల్లి బిడ్డల ఆరోగ్యం బాగుంటుందని క్రమం తప్పకుండా పోషకాహారం తీసుకోవాలని పాచిపెంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి బి అనంత లక్ష్మి కోరారు. గురువారం నాడు పాచి పెంట మండలం కోనవలస సెక్టార్ ఆజూరు గిరిజన గ్రామం అంగన్వాడి సెంటర్ పరిధిలో పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిడిపిఓ మాట్లాడుతూ రక్తహీనత నుంచి బయట పడాలంటే ప్రోటీన్స్ విటమిన్స్ మినరల్స్ కార్బోహైడ్రేట్స్ కలిగివున్న ఆకుకూరలు తీసుకోవాలని ఆమె అక్కడికి విచ్చేసిన తల్లులను కోరారు. కాయగూరలు ఆకుకూరలతో పాటు.,చిరుధాన్యాలు,రాగులు తీసుకోవాలని కోరారు. మునగాకు వాడితే చాలా మంచిదన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రత అవసరమన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండటం వలన అంటువ్యాధులు దరిచేరవని తెలియజేశారు. పోషకాహారం తీసుకోవడం వలన మాతా శిశు మరణాలు అరికట్టవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమం కు పలువురు అంగన్వాడి టీచర్లు రకరకాల వంటకాలు తయారుచేసి తీసుకొచ్చారు. వాటి వినియోగం గురించి పిల్లలు, వారి తల్లులుకు తెలియజేశారు. పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటే సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని ఆమె అన్నారు. ప్రతిరోజు అంగన్వాడి సెంటర్లకు హాజరుకావాలని ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఆమె ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కోనవలస సెక్టార్ పరిధిలో గర్భిణీలకు సీమంతాలు ఘనంగా జరిపారు. వారికి గాజులు, జాకెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్ జైల్‌ను జిల్లా జడ్జి ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం సబ్ జైల్ ను విజయనగరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ బి. సాయి కల్యాణ చక్రవర్తి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసారు. జైలులో వసతులను పరిశీలించారు. ఖైదీలతో ముఖాముఖి మాట్లాడి పరిస్థితులు పట్ల ఆరా తీశారు. నిబంధనల ప్రకారం నడుచుకోవాలని ఆయన ఆదేశించారు. చక్కటి నడవడిక, నైతిక విలువల వలన మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి విజయ కళ్యాణి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎస్.దామోదరరావు, పార్వతీపురం జైలు విజిటింగ్ అడ్వకేట్ టి.జోగారావు, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎస్. ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు సౌకర్యం కల్పించే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించే పనులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్‌ప్రసాద్ ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లాలో మంజూరైన ఇంజనీరింగు పనుల పురోగతిని మండలాల వారీగా సమీక్షించారు. సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు సౌకర్యం లేని గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించుటకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తూ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గిరిజన, మారుమూల గ్రామాలనుండి డోలీ మోతలు లేకుండా వారికి రహదారి సౌకర్యం కల్పించుటకు ఇంజనీరింగు పనులలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అవసరం లేని పనులను రద్దు చేసి, అవసరమైన చోట్ల కొత్తగా ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ లేని గ్రామాలు, రహదారి అనుసందానం, అసలు సిసిరోడ్డు లేని గ్రామాలు ప్రాధాన్యతా క్రమంగా పనులను చేపట్టాలని జిల్లా కలెక్టరు తెలిపారు. సమీక్షా సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. రామచంద్రరావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి. రవి, డివిజను, మండల ఇంజనీరింగు అధికారులు పాల్గొన్నారు.